www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 1 అక్టోబర్ 2023

5

పశ్చిమ గోదావరి

అధికారులు పోటీతత్వంతో పనిచేయాలి : జెసి

భీమవరం :మెరుగైన ఫలితాలు సాధించేందుకు అధికారులు పోటీ తత్వంతో పనిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో మూడో దశ రీసర్వే స్టోన్ ప్లాంటేషన్, బిహెచ్‌పిఎస్ డిస్ట్రిబ్యూషన్, రీ సర్వేలోని మ్యూటేషన్లు తిరస్కరణ, ఎల్పిఎస్, ఇనాం భూములు, ఎస్సైన్డ్ భూములు, సివిల్ సప్లై, అడంగల్ కరెక్షన్స్, జగనన్న కాలనీలు, గృహ నిర్మాణాలు, స్థల సేకరణ, టూరిజం ప్రాజెక్ట్స్, స్పందన గ్రీవెన్స్, మీసేవ బియాండ్ ఎస్ఎల్ఎ, వాటర్ ట్యాక్స్, ఒటిసి, సిసిఆర్‌సి కార్డులు, తదితర అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెసి సమీక్షించారు. రీ సర్వేలో వ్యవసాయ భూములు, గ్రామకంఠం సర్వే సకాలంలో పూర్తిచేసి మెరుగైన ఫలితాలు తీసుకురావాలన్నారు. రైతులకు నోటీసులు సకాలంలో అందజేయకపోతే సదరు ఉద్యోగిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా 'మోత మోగింది'

ప్రజాశక్తి - పాలకొల్లు

చంద్రబాబుకు మద్దతుగా మోత మోగిద్దాం కార్యక్రమంలో పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు కుటుంబ సభ్యులు శనివారం రాత్రి పాల్గొన్నారు. ఎంఎల్ఎ సతీమణి సూర్య కుమారి, కుమార్తె శ్రీజ గట్టిగా టిడిపి కార్యాలయం వద్ద మోత మోగించారు. అలాగే గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కూడా టిడిపి నేతలు డప్పులు కొడుతూ మోత మోగించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నేతలు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులో టిడిపి నాయకులు శనివారం రాత్రి మోత మోగించారు. ఆ పార్టీ నాయకులు అక్రమ కేసులు ఎదుర్కొంటున్న చంద్రబాబు నాయుడుకు మద్దతుగా ప్లేట్లు, గరిటలు చేతబట్టుకుని శబ్దాలు చేశారు. ఈలలు వేస్తూ పిడిఆర్ కాంప్లెక్స్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకూ ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిశెట్టి సత్యనారాయణ, కత్తిమండ ముత్యాలరావు, బస్వాని ఏడుకొండలు, పంపన భగవాన్, వెలిది పుల్లారావు, పాము శ్రీధర్ పాల్గొన్నారు.

ఆకివీడు : మండంలోని ఐ.భీమవరంలో చంద్రబాబుకు మద్దతుగా టిడిపి నేతలు ఈలలు వేసి మోత మోగించారు. టిడిపి మండల అధ్యక్షులు ఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో నేతలు వెంకట్రావు, తిరుపతి తదితరులు నినాదాలు చేశారు.

పాలకొల్లులో డప్పులు కొడుతూ, ఈలలు వేస్తున్న ఎంఎల్ఎ కుటుంబ సభ్యులు, నేతలు

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి : మంత్రి

ప్రజాశక్తి - భీమవరం

రాబోయే ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి, నీటిపారుదల సలహా మండలి సమావేశాలను జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని, నిరంతరం వారికి లబ్ధి చేకూర్చేలా ఆలోచనలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా కలెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గోనె సంచుల కొరత లేదని, ధాన్యం కొనుగోలు చేసిన 4, 5 రోజుల్లోనే రైతులకు నగదును జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 56 శాతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా, పంట సాగుకు ఇటువంటి నీటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఈనెల మూడో వారం నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని తెలిపారు. ముందస్తుగా అవసరమైన గోనె సంచులు, ఆర్‌బికెల్లో కొనుగోలుకు సంబంధించిన పరికరాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి, ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి - భీమవరం

ఎపిపిఎస్‌సి నిర్వహించే వివిధ రకాల ఉద్యోగాలకు పోటీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎపిపిఎస్‌సి అధికారులు, పోలీస్, విద్యుత్, వైద్యశాఖ, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్ అధికారులతో పరీక్షల నిర్వహణపై డిఆర్‌ఒ కృష్ణవేణి సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ ఎపిపిఎస్‌సి నిర్వహించే వివిధ రకాల ఉద్యోగ పోటీ పరీక్షలకు జిల్లాలో మూడు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుమారు 777 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. భీమవరం డిఎన్‌ఆర్, తాడేపల్లిగూడెం - పెదతాడేపల్లిలో వాసవి, తాడేపల్లిగూడెంలో శశి ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 3వ తేదీ మంగళవారం ఉదయం 361 మంది, 4వ తేదీ ఉదయం 90 మంది, మధ్యాహ్నం 90 మంది, 6వ తేదీ ఉదయం 118 మంది, మధ్యాహ్నం 118 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్, గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచించారు. సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఐప్యాడ్స్, బ్లూటూత్ తదితర పరికరాలు పరీక్షా కేంద్రాలకు అనుమతి లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్.శ్రీనివాసరెడ్డి, సిహెచ్.రాజీవ్, విద్యుత్ శాఖ ఇఇ ఫీర్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

ఆసుపత్రి మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలి

అఖిలపక్షం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ఎల్‌బి.చర్ల పెదపట్నపు వెంకటస్వామి చల్లాలమ్మ ప్రభుత్వ ఆసుపత్రి మరమ్మతు పనులు పూర్తిచేసి పున:ప్రారంభించాలని, మంజూరైన మెడికల్ ల్యాబ్ పనులను వెంటనే చేపట్టాలని అఖిల పక్షాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు మాట్లాడారు. సంవత్సరం క్రితం ఆసుపత్రి మరమ్మతుల నిమిత్తం పక్కనే ఉన్న లేసు భవనంలోకి మార్చారని, అయితే ఇక్కడ రోగులకు కనీస సౌకర్యాలు లేవని తెలిపారు. గర్భిణులు భవనం హాల్లోనే ప్రసవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ల్యాబ్ సౌకర్యాలు లేవని, డాక్టర్లు, రోగులు కూర్చోడానికి కూడా స్థలం లేదని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఎబిచర్ల ఆసుపత్రిని ఎందుకు గాలికొదిలేసిందని విమర్శించారు. త్వరగా ఆసుపత్రికి మరమ్మతులు చేపట్టి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. టిడిపి నేత బైనపాలెం శివ శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జల్లి రామ్మోహనరావు, జనసేన నాయకులు కె.సంజీవరావు, కె.సుభాకర్, అచ్చెర్ల నాగ ప్రసాద్, టిడిపి నాయకులు గుబ్బల వీరస్వామి, సిపిఎం నాయకులు గుత్తుల శ్రీరామ్మూర్తి, గుబ్బల నాగేశ్వరరావు, గుత్తుల శ్రీరామ చంద్రుడు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న అఖిలపక్షం నేతలు

పత్తా లేని ఫ్రెండ్లీ పోలీసింగ్..!

ఎన్నికల వేళ అందరి దృష్టి రాజకీయ పార్టీలతోపాటు అధికార యంత్రాంగంపైనా ఉండటం సహజం. ఎందుకంటే ఎప్పుడెలా ఉన్నా ఎన్నికల వేళ విమర్శలకు తావివ్వకుండా.. అధికార, ప్రతిపక్షాల నడుమ సంయమనం పాటిస్తూ చట్టప్రకారం నడుచుకుంటారనేది అధికార యంత్రాంగంపై ఒక అభిప్రాయం ఉండేది. కొంతకాలంగా ఆ అభిప్రాయానికి తూట్లు పొడిచేలా అధికారుల వైఖరి ఉంటుందనేది బహిరంగ రహస్యం. అయితే కొందరి తీరుతో తమ శాఖ లక్ష్యాలకే గండికొడుతూ అప్రతిష్ట మూటగట్టుకుంటున్నామని పోలీసు శాఖ సిబ్బంది, అధికారుల్లో నిర్వేదం కొట్టొచ్చినట్లు కన్పిస్తోందని పరిశీలకుల అభిప్రాయం.

తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వివిధ తరగతుల ప్రజానీకం వివిధ రూపాల్లో రోడ్డెక్కుతున్నారు. ఈ కోవలోనే ఈ వారంలో అంగన్వాడీలు చలో విజయవాడకు బయల్దేరగా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారి డిమాండ్ కేవలం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనేదే. జగన్ ఇచ్చిన హామీలేంటో.. అంగన్వాడీలు కోరుతున్నదేమిటో బహిరంగ రహస్యమే. ప్రభుత్వం ఒక విధానపర నిర్ణయం తీసుకుని అంగన్వాడీలతో కనీసం చర్చలు జరిపినా వారికి కొంత సంతృప్తి దక్కేది. దానికి భిన్నంగా తమ చేతిలో పావులుగా ఉన్న పోలీసులను శాంతిభద్రతల పరిరక్షణ మాన్పించి ఉద్యమాలను అణచివేసేందుకు ఉపయోగించడం అందరికీ ఆందోళన కల్గించే అంశంతోపాటు పోలీసు శాఖకు అప్రతిష్టను మూటగడుతోంది. ఇదే క్రమంలో తమ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. దీనికి పెద్దసంఖ్యలో విద్యార్థులు తరలొచ్చారు. సమస్యలు లేకపోతే వారేమీ సరదాగా ధర్నాకు రారుగా. ఆ విషయం సైతం పోలీసు అధికారులకు తెలియకపోవడం గమనార్హం. కలెక్టరేట్ వద్దనే తాము ధర్నా చేపడతామని విద్యార్థులంతా కలెక్టరేట్ వైపునకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నం పోలీసులకు ఆగ్రహం తెప్పించింది. చాలీచాలని సిబ్బంది.. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటమో వారిని విచక్షణను కోల్పోయేలా చేసింది. విద్యార్థుల కళాశాల యాజమాన్యాలకు ఫోన్ చేసి బెదిరింపు పర్వానికి దిగడం ఎటువంటి పోలీసింగ్‌నో అర్థం కాని పరిస్థితి. ఇదేమిటని నిలదీసిన విద్యార్థి సంఘ నేతలను 'దొంగలంటూ' దూషించడం సదరు పోలీసు అధికారి ప్రవృత్తికి నిదర్శనంగా కన్పిస్తోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. నాటి విద్యార్థులే నేటి పోలీసులు అనే స్పృహ లేకుండా.. ఒకవేళ విద్యార్థులు యువరక్తంతో ఆవేశ పడి ఉంటే పెద్దన్నల్లా సరి చేయాల్సింది పోయి దూషణపర్వానికి దిగడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఇప్పటికే లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా తాడేరు వంతెన సమీపంలో చోటుచేసుకున్న ఘర్షణను నియంత్రించడంలో విఫలమయ్యారనే అపవాదును పోలీసులు మూటగట్టుకున్నారు. తాజాగా విద్యార్థులపై దూషణపర్వంతో మరోసారి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఇదేనా అనే చర్చ సర్వత్రా ప్రారంభమైంది. ఎందుకంటే ప్రజలతో మమేకం కావడానికి గతంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ పోలీసులు పెద్దఎత్తున పలు కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆ సందర్భాల్లో ప్రధానంగా పోలీసుల భాష గురించి ఎక్కువ చర్చ జరిగేది. కాలక్రమంలో పోలీసు సిబ్బందిలో మార్పుతో చాలా వరకూ ఇబ్బందికర, అభ్యంతరకర భాష తగ్గింది. అయితే తాజాగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అనే రీతిలో పాత భాషను వాడటం, దూషణపర్వానికి దిగడం, మహిళల పట్ల పురుష పోలీసులే దుందుడుకుగా వ్యవహరించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇక ఏలూరు జిల్లాలో అయితే నిరసన కార్యక్రమాల పిలుపులు సైతం అర్థం చేసుకోకుండా సంబంధం లేని నేతలను నిర్బంధించడం, దానికి గ్రూప్-1, ఐపిఎస్ అధికారులు వత్తాసు పలకడం చట్టంపైనా, సమాజ పరిస్థితులపైనా వీరికి ఉన్న అవగాహన ఇదేనా అనే అనుమానం కల్గిస్తోంది. అంగన్వాడీల ఆందోళన పూర్తయిన మరుసటి రోజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్‌ను ఏలూరు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో నిర్బంధించడం పోలీసు ఉన్నతాధికారుల పరువును రోడ్డునపడేసింది. ఎపి ఉద్యోగపోరాట సమితికి సిఐటియుకు సంబంధం ఉందో, లేదో తెలియని దుస్థితిలో పోలీసు అధికారులు, ఆ వ్యవస్థ పని చేస్తుందా అనే అనుమానాలు వెల్లువెత్తాయి.

ఇప్పటికే నిఘా వ్యవస్థ పూర్తిగా ప్రతిపక్ష పార్టీలు, సంఘాలపైనే పెట్టడంతో నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయి. పట్టపగలే దాడులు, అత్యాచారాలు చోటుచేసుకునే ఆందోళనకర పరిస్థితులు రెండు జిల్లాల్లో కన్పిస్తున్నాయి. గాంధీ జయంతి సమీపిస్తున్న వేళ భీమవరంలో గాంధీ పేరిట ఉన్న గాంధీనగర్‌లో ముక్కుపచ్చలారని బాలిక చిన్నాన్న చేతిలో హత్యాచారానికి గురైందంటే పాలకులు గాంధీ వారసులా.. గాడ్సే వారసులా అనేది అందరికీ స్పష్టమవుతోంది. పాలకులు ఐదేళ్ల తర్వాత మారొచ్చు.. కానీ అధికార వ్యవస్థ మాత్రం ఒక జీవిత కాలం ఉంటుంది. నేరగాళ్ల గుండెల్లో సింహస్వప్నంలా.. ప్రజలకు రక్షణలో పెద్దన్నలా ఉండాల్సిన పోలీసు అధికారులు ఒకసారి ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదం చేపట్టి జాగ్రత్తలు తీసుకోకపోతే ఖాకీలను భూతంలా చూసే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

- విఎస్ఎస్‌వి.ప్రసాద్

సామాజిక స్ఫూర్తికి ప్రతీక పెన్మెత్స రామచంద్రరాజు

జిల్లాలోని తణుకు తాలూకా అజ్జరం గ్రామస్తుడు రామచంద్రరాజు. ఆయన తల్లిదండ్రులు వెంకటపతిరాజు, అన్నపూర్ణ. వారికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. రామచంద్రరాజు భార్య రాధారుక్మిణి. వీరి ఏకైక కుమారుడు కృష్ణంరాజు. కోడలు సుధ. కొడుకు బిడ్డలు కార్తీక్, ప్రియాంక. కుమార్తెలు సాగి హైమావతి, అన్నపూర్ణ. రామచంద్రరాజు చెల్లెలి కొడుకు పాపయ్యరాజు. అక్కచెల్లెళ్లిద్దరూ తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా గోగనమఠం గ్రామస్తులే. కుమార్తెలిద్దరూ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. చిన్న కుమార్తె అత్తవారు రాజమండ్రి వాస్తవ్యులు. అల్లుడు ఉప్పలపాటి సత్యనారాయణ రాజు. సత్యనారాయణ రాజు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా నావికా దళంలో ఉద్యోగం. నిరంతరం సముద్రం, ఓడల్లో ఉద్యోగం అనే భయంతో రామచంద్రరాజు అల్లుడిని ఉద్యోగం మాన్పించి హైదరాబాద్‌లోని ప్రయివేటు కంపెనీలో చేర్చారు. మామగారి మాట కాదనలేక అల్లుడు ఆ ఉద్యోగంలోనే స్థిరపడ్డారు. పెద్దల్లుడు పాపాయరాజు, భీమవరం డిఎన్‌ఆర్ కాలేజీలో బీకాం చదివి బ్యాంకు పరీక్షల్లో పాసై అఖిల భారత స్టేట్‌బ్యాంకు ఆడిటర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. కొడుకు కృష్ణంరాజు విజయవాడలో పెద్ద వ్యాపార సంస్థలో ఉద్యోగి. వారి కోడలు సుధ పుట్టిల్లు రాజోలు. ఈమె తండ్రి పంచాయతీరాజ్ అధికారి. రామచంద్రరాజు భీమవరంలో తన పెద్ద తండ్రి అయిన మా నాన్నగారు పెన్మెత్స రామచంద్రరాజుగారి దగ్గర ఉండి చదువు పూర్తి చేసుకుని పంచాయతీరాజ్ సంస్థల అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రాష్ట్రంలోని గుంటూరు, సూళ్లూరుపేట మొదలైన పంచాయతీల్లో పనిచేసి తూర్పుగోదావరి జిల్లాలోని మల్కీపురం గ్రామ పంచాయతీలో అధికారిగా పనిచేస్తూ అక్కడే ఉద్యోగ విరమణ చేశారు. తరువాత హైదరాబాద్‌లోనే స్థిరపడ్డారు. అనారోగ్యంతో ఉన్న భార్యకు తానే తల్లి, తండ్రిగా సేవలు చేశారు. చివరకు ఒకరోజు నిద్రలోనే ఆమె శాశ్వతంగా నిద్రించింది. గోగనమఠంలో అక్క సత్యవతి జబ్బున పడి ఆర్థికంగా నష్టపోయి బాధలు పడుతుంటే ప్రతినెలా అక్కడికివెళ్లి తన అక్కకు వైద్య సహాయం, డబ్బు ఇచ్చి ఆమెకు కావాల్సిన సదుపాయాలన్నీ సమకూర్చేవారు. ప్రతిరోజూ ఆమెకు ఫోన్ చేయడం ఏ రోజూ మానలేదు. చివరకు ఆమె చనిపోయింది. ఆమె కొడుకు కేన్సర్ వ్యాధితో బాధపడి ఇంట్లోనే మరణించాడు. రామచంద్రరాజు తమ్ముడు నరసింహరాజు ఉపాధ్యాయుడిగా గోగనమఠంలోనే స్థిరపడి ఇటీవల ఆయన భార్య, వారి మనుమలు కరోనా వ్యాధికి బలయ్యారు. రాచమంద్రరాజు జీవితంలో ఇదొక పెద్ద విషాదం. చెల్లెలు, బావగారు కూడా అస్తమించారు. ఈ బాధలన్నీ అతడిని బాగా కుంగదీశాయి. అయినా మనోనిబ్బరంతో విజయవాడలో కొడుకు దగ్గర, వైద్యం కోసం హైదరాబాద్‌లో కుమార్తె దగ్గర ఉంటున్నాడు. అతని సర్వీసులో ఎక్కువ కాలం మల్కీపురంలో పనిచేస్తూ అక్కడే ఉద్యోగ విరమణ చేశారు. అక్కడ రైతులు తమ భూ సమస్యలపై పంచాయతీ ఆఫీసులో తన వద్దకొస్తే అర్ధరాత్రి అయినా వారి పని పూర్తి చేయకుండా ఇంటికి వెళ్లేవారు కాదు. ఆ సర్వీసుకు స్పందించి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ అత్యున్నత సేవల ప్రభుత్వ ఉద్యోగి అని అవార్డు ఇచ్చారు.

రామచంద్రరాజు పెద తండ్రులు నలుగురు. పెద తండ్రి పెన్మెత్స రామచంద్రరాజు, సుబ్బరాజు, వెంకటపతిరాజు, విశ్వనాథరాజు. ఇద్దరు తోబుట్టువులు. కలిదిండి సూరమ్మ, సాగి సీతమ్మ. తాతగారు పెన్మెత్స వెంకట నరసింహరాజు, రమణమ్మ. పెద తండ్రి రామచంద్రరాజు తణుకులో న్యాయవాదిగా పనిచేస్తూ ఉత్తరప్రదేశ్‌లోని డయాల్‌బాగ్ సంస్థలో సేవ చేయాలని కుటుంబంతో సహా అక్కడికి వెళ్లారు. అదొక అత్యున్నతమైన సోషలిస్టు సంస్థ. వర్ణ రహిత సోషలిస్టు సమాజ సంస్థ. ఆ సంస్థలో ఎంత పెద్ద ఉద్యోగి అయినా రోజు ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు వ్యవసాయ పొలాల్లో కూలీలుగా పని చేయాలి. అక్కడ ఆఫీసులో పనివేళలు ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు. అందరికీ కామన్ వంటశాల. ఇళ్లల్లో ఎవరూ వంట చేయరు. అంతటి గొప్ప సర్వమానవ సౌభాగ్యం వెల్లివిరిసిన సంస్థ అది. రామచంద్రరాజు తల్లిదండ్రులు వారి అన్నదమ్ములు కుటుంబం అంతా తన భార్య తోబుట్టువుల కుటుంబాలు.. ఆ సంస్థలో సభ్యులే. అక్కడ వైద్యం ఉచితం. కాలేజీ చదువుల ఫీజులు నామమాత్రమే. అందరికీ ఇళ్లు ఉచితం. ఆ సంస్థలో యజమాని ఇళ్లు పనివారి ఇళ్లు అని తేడాల్లేవు. అన్నీ ఒకటే రకంగా ఉంటాయి. రామచంద్రరాజు ఆఖరి పినతండ్రి విశ్వనాథరాజు కొడుకు వారి పిల్లలు వారి కుటుంబాలన్నీ దయాల్‌బాగ్‌లోనే స్థిరపడి జీవిస్తున్నారు. అక్కడ ఒక మనిషి చనిపోతే దహన సంస్కార ఖర్చు 63 రూపాయలు మాత్రమే. అంతటి అత్యున్నత స్వర్గ సీమగా ఆ సోషలిస్టు సమాజంగా విలసిల్లుతోంది. గాంధీ, నెహ్రూ మొదలైన మహామహులందరూ ఈ సంస్థ దర్శించి విసిగిపోయారు. పర్యావరణ పరిశుభ్రతలు అత్యున్నతం అక్కడ. వివాహాలకు విందు భోజనాలు ఉండవు. పూల దండలు మార్చుకోవడం, వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం అంతే ఖర్చు. ఈ దయాల్‌బాగ్ సంస్థ మానవులకు కావల్సిన సర్వం ఉత్పత్తి చేస్తోంది. బట్టలు, ఆయుర్వేద మందులు, లెదర్ గూడ్స్ వంటివన్నీ అక్కడ తయారవుతాయి. చిన్న పిల్లలకు రోజూ స్కూల్‌లో పాలు, వెన్న ఇస్తారు. ప్రపంచ దేశాలన్నిటిలోనూ ఈ దయాల్‌బాగ్ సంస్థ బ్రాంచీలున్నాయి. దేశాన్ని వణించిన కరోనా వ్యాధి దయాల్‌బాగ్ సంస్థ దరిదాపులకు కూడా రాలేదు. అంతటి జాగ్రత్తలు అమలు చేశారు అక్కడ. అటువంటి సంస్థలో రామచంద్రరాజు కుటుంబం జీవించి ఆదర్శప్రాయమయ్యారు. రామచంద్రరాజుకు తన తల్లిదండ్రులు దయాల్‌బాగ్ జీవనం వారసత్వం అయింది. అతని అత్యున్నత సేవా చైతన్యానికి మార్గదర్శి అయింది. అతని బిడ్డలు ధన్యులు, అదృష్టవంతులు.

- అనునిత్యం తమ్ముడు రామచంద్రరాజు స్మృతులతో అల్లూరి మన్మోహిని

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

పేదలకు ఆరోగ్య సురక్ష వరం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేద కుటుంబాలకు ఒక వరమని, ప్రతి కుటుంబమూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం భీమవరం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఒపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో అన్ని సచివాలయాల పరిధిలో శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న స్పెషలిస్టుల సేవలను సైతం గ్రామాల్లోకి తెచ్చారని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, నిర్ణీత సమయం కేటాయించి, వారికి వైద్యం అందిస్తామన్నారు. ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలు చేసి, 105 రకాల మందులు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ ఎం.శ్యామల, డిఎంహెచ్‌ఒ డి.మహేశ్వర రావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లికార్జునరావు, అదనపు డిఎంహెచ్‌ఒ బి.భానునాయక్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం:ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని రెండో వార్డు వీకర్స్ కాలనీలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు. మంత్రి రాజమండ్రి జిఎస్‌ఎల్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి వైద్య శిబిరం నిర్వహణకు అవసరమైన రెండు భారీ మొబైల్ మెడికల్ యూనిట్లను ఇక్కడకు తెప్పించారు. అనంతరం వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన కౌంటర్లను సందర్శించారు. ఐసిడిఎస్ న్యూట్రిషన్ స్టాల్‌ను సందర్శించి మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగీ తదితర ఏడు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. నెలవారి మందులు కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఆర్‌డిఒ కె.చెన్నయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ ప్రసంగించారు.



మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

పారిశుధ్య కార్మికుల పాత్ర ఎనలేనిది

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాలను ఆరో గ్యవంతమైన వాతావరణంలో ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు శనివారం గణపవరం పంచాయతీ వద్ద కాఫీ విత్ క్లాప్ మిత్రాస్ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద ప్రతి ఒక్కరూ జిల్లా వ్యాప్తంగా డస్ట్ బిన్నులు వినియోగించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మరుగుదొడ్లు, తడి, పొడి చెత్త, మురుగునీటి నిర్వహణపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులు మనసుపెట్టి సేవలందించాలని చెప్పారు. అనంతరం గణపవరం రెండో సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులు, రూములు, కంప్యూటర్ డేటా సెంట్రల్‌ను పరిశీలించారు. నవంబరు 15వ తేదీలోపు జిల్లాలోని అన్ని మండలాల్లో సచివాలయాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టుల సేవలు గ్రామాలకు తెచ్చినట్లు చెప్పారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎం.అలంకారం, ఉపసర్పంచి దండు రాము, జిల్లా పంచాయతీ అధికారి జివి.మల్లికార్జునరావు, సిపిఒ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కలెక్టర్

హంతకుడిని శిక్షించాలని వినతి

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

భీమవరంలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శనివారం డిఎస్‌పి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ బాలికలు, మహిళలపై రోజురోజుకూ అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తూరులో కూడా బాలికపై అత్యాచారం చేసి హత్య చేశారని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పదేపదే జరుగుతున్నా దోషులకు తగిన శిక్ష విధించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భారతి, గోగులమ్మ, ఇందిరా ప్రియదర్శిని, శ్యామల పాల్గొన్నారు.

రౌడీషీటర్లపై కేసుల విచారణ వేగవంతం

పోలీసు అధికారులకు డిఐజి అశోక్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రౌడీషీటర్లపై ఉన్న కేసుల విచారణ వేగవంతం చేసి, స్పీడ్ ట్రయిల్ కేసు మోనిటరింగ్ ద్వారా ముద్దాయికి కోర్టులో వేగవంతంగా శిక్ష పడే విధంగా చూడాలని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్‌కుమార్ తెలిపారు. శనివారం భీమవరం విష్ణు కళాశాలలో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన నేర సమీక్ష సమావేశానికి డిఐజి అశోక్‌కుమార్ ఐపిఎస్‌గా విచ్చేశారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లపై ఉన్న కేసులు గురించి రివ్యూ నిర్వహించారు. ఎక్కువ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్ల కేసులను విచారించి అటువంటి కేసులను ప్రతి అధికారీ టాప్ ప్రియారిటీ కేసులుగా గుర్తించి వాటిని స్పీడ్ ట్రైల్ మానిటరింగ్ ద్వారా కోర్టులో వెంటనే విచారణ చేయించి వారికి శిక్ష పడే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తీవ్ర నేరాలు చేసిన రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, వారి కదలికలు ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎటువంటి నేరాలు చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని, గత సంవత్సరంతో పోలిస్తే కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు తగ్గాయని, ఇదేవిధంగా కొనసాగించాలని ఆదేశించారు. భీమవరం టూటౌన్ పోలీస్‌స్టేషన్, రూరల్ పోలీస్‌స్టేషన్‌ను, సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. భీమవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించి ఈ మధ్యకాలంలో జరిగిన రౌడీషీటర్ మర్డర్ కేసు వివరాలను గత సంవత్సరం జరిగిన మర్డర్ కేసు వివరాలను పరిశీలించారు. వాటి దర్యాప్తు విధానాన్ని పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీచేశారు. స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషనుకు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. డిఐజితో పాటు జిల్లా ఎస్పి యు.రవిప్రకాష్, డిఎస్‌పిడిఎస్పి బి. శ్రీనాథ్ భీమవరం టూ టౌన్ ఇన్స్పెక్టర్ జి. శ్రీను భీమవరం రూరల్ ఇన్స్పెక్టర్ వై. సతీష్ , భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అడబాల శీను మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఐజి అశోక్‌కుమార్

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి

ప్రజాశక్తి - తణుకు రూరల్

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తణుకు, కాకిలేరు, దువ్వ, అత్తిలిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్రనాధ్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ తమ్మయ్య పాల్గొన్నారు.

ఉండి : చిలుకూరులో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, వైసిపి ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహారాజు మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని సిఎం జగన్ రూపొందించారన్నారు.

ఆచంట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మేడపాటి షర్మిలారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పౌష్టికాహారాన్ని పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆచంట రామేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంపూర్ణ పోషణ ఆహార పదార్థాలను డిప్యూటీ డిఎంహెచ్‌ఓ వర్రెప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలను ఆహార విలువలు అడిగి తెలుసుకున్నారు.

పెనుమంట్ర నెగ్గిపూడిలో ఆర్అండ్‌బి అతిథి భవనంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మామిడిశెట్టి ధనలక్ష్మి, రాజమండ్రి రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి), జెడ్‌పిటిసి సభ్యులు కర్రి గౌరీ సుభాషిణి పాల్గొన్నారు.

మొగల్తూరు : మండలంలోని రామన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ప్రారంభించారు. అంగన్‌వాడీ సిబ్బంది ప్రదర్శించిన పౌష్టికాహారాన్ని, ఆహార శిబిరాలను పరిశీలించారు.

వీరవాసరం : మండలంలోని ఉత్తరవాసరపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని భీమవరం ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు ప్రారంభించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు, కళ్లజోళ్లు ఉచితంగా అందించారు.

పాలకోడేరు : శివాజీరాజును సత్కరిస్తున్న అధికారులు

పాలకోడేరు : గొరగనమూడి సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి శివాజీరాజు, ఎంపిపి భూపతిరాజు సత్యనారాయణరాజు (వంతి రాజు), సర్పంచుల చాంబర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొల్ల శ్రీనివాస్, భూపతిరాజు వంశీకృష్ణంరాజు సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచి శివాజీ రాజుకు, వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణకు అద్భుతమైన సౌకర్యాలు కల్పించిన సర్పంచి శివాజీ రాజును ఘనంగా సత్కరించారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని ఆగర్రులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వైసిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, జెడ్‌పిటిసి సభ్యులు నడపన గోవిందరాజు నాయుడు, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, మండల కన్వీనర్ మైకేల్‌రాజు, గ్రామ సర్పంచి సాక గంగారత్నం పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : మండలంలోని తాడేరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు.

ఆకివీడు : మండలంలోని చిన కాపవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డిసిసి అధ్యక్షులు నరసింహరాజు ప్రారంభించారు. అనంతరం స్థానిక నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుల సహకారంతో హెల్త్ సెంటర్ వద్ద వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

పోడూరు : మండలంలోని పోడూరు పిహెచ్‌సి వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభించారు.

నరసాపురం టౌన్ : చిట్టవరం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి, నరసాపురం ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ కె.కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

పాలకొల్లులో గందరగోళం

పాలకొల్లు : పాలకొల్లు డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో ఎనిమిది సచివాలయాల పరిధిలో రోగులు శిబిరం వద్దకు వచ్చారు. శిబిరంలో స్పెషలిస్ట్ వైద్యులు కాకుండా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఇరువురు వైద్యులు, అర్బన్, ప్రాథమిక హెల్త్ సెంటర్లకు చెందిన నలుగురు వైద్యులు మాత్రమే హాజరయ్యారు. శిబిరం ఇండోర్ క్రీడా మైదానంలో పెట్టడంతో రీ- సౌండ్‌లో ఎవరు ఏం మాట్లాడుతున్నారో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

స్వామినాథన్ మృతికి సిపిఎం, రైతు సంఘం సంతాపం

ప్రజాశక్తి - పెంటపాడు

భారతదేశంలో హరిత విప్లవానికి మార్గదర్శకుడు ప్రఖ్యాత శాస్త్రవేత్త ఎంఎస్.స్వామినాథన్ (98) మృతికి సిపిఎం, రైతు సంఘం తమ ప్రగాఢ సంతాపం, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది. ఎన్.రంగారావు, చిర్ల పుల్లారెడ్డి మాట్లాడుతూ 1960 దశకంలో అధిక దిగుబడినిచ్చే గోధుమలు, వరి రకాలను అభివృద్ధి పరిచి, ప్రాచుర్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించినందుకు గుర్తింపుగా 1987లో స్థాపించిన ప్రపంచ ఆహార బహుమతిని మొదటిసారిగా అందుకున్నారని గుర్తు చేశారు. 1988లో ఎంఎస్.స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించారన్నారు. చల్లా చంద్రరావు, అల్లు సుబ్బారావు, కొల్లి రామకృష్ణ, వెన్నెల, చిన్న శ్రీను, మాదాసు రాజు, ప్రసాద్, మీసాల శ్రీనివాస్, మహేష్, సీతయ్య, టేకిరెడ్డి, అప్పన్న పాల్గొన్నారు.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య స్మారక స్థూపం ఆవిష్కరణ

తణుకు రూరల్ : వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘాన్ని స్థాపించిన పుచ్చలపల్లి సుందరయ్య గొప్ప పోరాట యోధుడని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తి విశ్వనాథం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సాలిపేటలో నూతనంగా నిర్మించిన పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య స్మారక స్థూపాన్ని ఈ నెల ఒకటో తేదీ ఆదివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ఆవిష్కరిస్తారని, అనంతరం సాలిపేటలో పార్టీ కార్యాలయం వద్ద సభ నిర్వహిస్తారని తెలిపారు.

3న బ్లాక్ డే జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పోడూరు

ఈ నెల మూడో తేదీన బ్లాక్ డే సందర్భంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు పిలుపునిచ్చారు. మండలంలోని కవిటం గ్రామంలో పరశురామ్ రెడ్డి కళ్యాణమండపంలో జిల్లా కమిటీ సభ్యురాలు చింతపల్లి లక్ష్మీకుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించిన రైతు సంఘం శిక్షణా తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. తొలుత డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్, జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి, గుత్తుల శ్రీరామచంద్రుడు, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధరల అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

భీమవరం : ధరలు అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ధరలు అరికట్టకపోతే ప్రభుత్వాలు ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ హెచ్చరించారు. సిపిఎం జిల్లా జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు మెంటేవారితోటలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం నాయకులు వాసుదేవరావు, మృత్యుంజయ, ఎం.వైకుంఠరావు, డి.నాగు, డి.వరలక్ష్మి, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్‌గా ధర్మారావు

ప్రజాశక్తి - వీరవాసరం

వచ్చే ఎన్నికల్లో పార్టీ నేతలను కలుపుకుంటూ ఎటువంటి భేషజాలకు పోకుండా వైసిపి విజయమే లక్ష్యంగా పని చేస్తానని వైసిపి మండల కన్వీనర్ కడలి ధర్మారావు అన్నారు. వైసిపి వీరవాసరం మండల కన్వీనర్‌గా ధర్మారావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు పలువురు వైసిపి నాయకులు శనివారం రాయకుదురులో ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మారావు భీమవరం ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపిక

తణుకు రూరల్ : ఎస్‌కెఎస్‌డి కళాశాలలో అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి స్పోర్ట్స్, గేమ్స్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కెఎస్‌డి విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భూపతిరాజు హిమబిందు మాట్లాడుతూ యోగా, చెస్, టేబుల్‌టెన్నిస్, బ్యాట్మింటిన్, వాలీబాల్, ఖోఖో ఎంపికలు జరిగాయన్నారు.

విద్యార్థులకు బహుమతులు

మొగల్తూరు : నరసాపురం వైఎన్ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గాంధీజయంతిని పురస్కరించుకుని గత నెల 21వ తేదీన విద్యార్థులకు జిల్లాస్థాయిలో స్వాతంత్ర సమరయోధుల వస్త్రధారణ, క్లీన్ అండ్ గ్రీన్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొగల్తూరు వివేక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మూడో తరగతి చదువుతున్న కంకటాల పూర్విక‌రాణి రుద్రమదేవి వేషధారణకు ద్వితీయ బహుమతి, ఎనిమిదో తరగతి చదువుతున్న గురుజు హర్షవర్ధిని డ్రాయింగ్‌లో ప్రథమ బహుమతి సాధించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి బహుమతులు అందించారు.

9 నుంచి దసరా ఉత్సవాలు

కాళ్ల : మండలంలోని కాళ్లకూరులో ఉన్న స్వయంభూ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల తొమ్మిదో తేదీ నుంచి 14వ తేదీ వరకు సప్తనదీ జలాభిషేక పూర్వ క పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని దేవస్థానం ఛైర్మన్ దండు వెంకట కృష్ణం రాజు, ఆలయ ఇఒ మోకా అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గంగా, యమునా, సరస్వతి, గోదావరి, కృష్ణా, తుంగ భద్ర, నర్మద నది జలాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ శరన్నవరాత్ర మహోత్సవాలు జరుగు తాయన్నారు. పది రోజుల పా టు అమ్మవారి అలంకరణ దాతల సహకారంతో నిర్వహి స్తున్నా మన్నారు.

అప్లెంట్ ట్రిబ్యునల్ సభ్యునిగా దుర్గాప్రసాద్

భీమవరం : వయోవృద్ధులు, తల్లిదండ్రులు సంక్షేమ అప్లెంట్ ట్రిబ్యునల్ మెంబర్‌గా మేళం దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. కలెక్టర్ పి.ప్రశాంతి, వృద్ధుల సంక్షేమ సహాయ సంచాలకులు ప్రభాకర్ చేతులమీదుగా దుర్గాప్రసాద్ నియామక పత్రాన్ని శనివారం అందుకున్నారు.

న్యాయశాఖ సిబ్బందికి వైద్య పరీక్షలు

పాలకొల్లు : మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాలకొల్లు న్యాయస్థానంలోని న్యాయశాఖ సిబ్బంది, న్యాయవాదులకు పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఉచితంగా మందులను అందించారు. ప్రతి నెలా రెండుసార్లు ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తామని వైద్యులు తెలిపారు.

ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోండి

ప్రజాశక్తి - భీమవరం

న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని వారు మండల న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.పవన్‌కుమార్ అన్నారు. భీమవరం ప్రత్యేక ఉప కారాగారాన్ని ఆయన శనివారం తనిఖీ చేశారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాళ్ల

ప్రతిపౌరుడు తన హక్కులను వినియోగించుకోవడంతోపాటు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కాళ్ల మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మీకిరణ్ అన్నారు. మండలంలోని కాళ్లకూరులో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం శనివారం నిర్వహించారు.

వ్యాధిగ్రస్తునికి వాకర్స్ క్లబ్ చేయూత

ప్రజాశక్తి - పాలకొల్లు

దీర్ఘకాలంగా పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పాలకొల్లు పట్టణం నాలుగో వార్డుకు చెందిన పేద వృద్ధుడు ఓలిపల్లి అప్పారావుకు పాలకొల్లు వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు రూ.పది వేల విలువైన మందులను అందించారు.

ఆహార ఉత్పత్తులు పేదలకు అందించాలి

ప్రజాశక్తి - భీమవరం

ఆహార ఉత్పత్తులు సక్రమంగా పేదవారికి అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ తొలి సమావేశం కమిటీ ఛైర్మన్, కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిలో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ టి.శివరామప్రసాద్, డిఎస్‌ఒ ఎన్.సరోజ పాల్గొన్నారు.

బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాశక్తి - కాళ్ల

పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బిసి కులగణన చేపట్టాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్.మారీస్ డిమాండ్ చేశారు. మండలంలోని బొండాడలో ఉండి నియోజకవర్గ బిసి సంఘం ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గ బిసి సంఘ కన్వీనర్ మన్నే నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిసి సంఘ అధ్యక్షులు డాక్టర్ ఎన్.మారీస్ మాట్లాడుతూ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. వైసిపి నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు, రాష్ట్ర బిసి సంఘ మహిళ అధ్యక్షురాలు వేములు బేబీరాణి, జిల్లా అధ్యక్షులు సూరవరపు వెంకటాచార్యులు మాట్లాడారు.

మాట్లాడుతున్న పివిఎల్.నరసింహరాజు

ఉండి నియోజకవర్గ బిసి కమిటీ ఎన్నిక

కన్వీనర్‌గా మన్నే నాగరాజు, బి.భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంగర రామలింగయ్య, ప్రధాన కార్యదర్శిగా బోయిన దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా బోధనపు కన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాళ్ల మండల బిసి కమిటీ

కన్వీనర్‌గా పొట్లూరి రామారావు, ఉపాధ్యక్షులుగా నాగరాజు, ప్రధాన కార్యదర్శులు పడమట సతీష్, కేత దుర్గారావు, మరో ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు.

నేటి నుంచి పోలీస్ యాక్ట్ అమలు

భీమవరం రూరల్ : ఈ నెల ఒకటో తేదీ నుంచి 31 వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, ప్రజలు పోలీసు వారి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని ఎస్‌పి రవిప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా 30 పోలీస్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నరసాపురం టౌన్ : విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్ వినియోగం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని నరసాపురం సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు అన్నారు. నరసాపురం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నరసాపురం వైఎన్ కాలేజీలో ర్యాగింగ్ అంశంపై శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సంస్థ సభ్యులు చల్లా దానయ్యనాయుడు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టిడిపి భీమవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలను రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, గంటా త్రిమూర్తులు శనివారం ప్రారంభించారు. మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు సంఘీభావం తెలిపారు.

ఉండి : ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో శనివారం ఆక్వా రైతులు, వ్యవసాయ రైతుల అనుబంధ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు మాట్లాడారు. సాయంత్రం దీక్షలో కూర్చున్న నాయకులకు బొల్లం వెంకట్రావు, గంధం ఉమా నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు.

ఆచంట : మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, టిడిపి నియోజకవర్గ నాయకులు శనివారం రాజమండ్రిలో నారా బ్రాహ్మణిని కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిటిసి సభ్యులు పృధ్వి, నేతలు పాల్గొన్నారు.

ఆచంట : చంద్రబాబు అరెస్టుపై నిరసనగా ఆచంటలో టిడిపి నేతల నిరాహార దీక్షలు శనివారం 18వ రోజు కొనసాగాయి. ఈ దీక్షలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఆదివారం ఉదయం తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్‌బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, నేతలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 526/2018 in O.S. 108/2011

సదరు:
M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది
మరియు
మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
R-18: **దాట్ల రామకృష్ణ రాజు**, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-20: **జి. శ్రీనివాస్**, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-21: **రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహదూర్**, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మర్రిపాలెం, విశాఖపట్నం-18.
R-23: **శ్రీమతి రాజ కలిదిండి శ్యామల**, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజ బహదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా.
R-25: **దాట్ల సుబ్బరాజు**, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్,వాల్తేర్ వార్డు, విశాఖ-13
R-36: **తేతలి శ్రీధర్**, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
R-37: **తూము రమేష్ దాస్**, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్తు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు

పై నెంబరు గల I.A. 526/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 526/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA
Advocates
45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 527/2018 in O.S. 108/2011

సదరు:
M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది
మరియు
మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To
R-18: **దాట్ల రామకృష్ణ రాజు**, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-20: **జి. శ్రీనివాస్**, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-21: **రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహదూర్**, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మర్రిపాలెం, విశాఖపట్నం-18.
R-23: **శ్రీమతి రాజ కలిదిండి శ్యామల**, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజ బహదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా.
R-25: **దాట్ల సుబ్బరాజు**, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్,వాల్తేర్ వార్డు, విశాఖ-13
R-36: **తేతలి శ్రీధర్**, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
R-37: **తూము రమేష్ దాస్**, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్తు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు

పై నెంబరు గల I.A. 527/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 527/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA
Advocates
45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

ఘనంగా ఫ్రెషర్స్ డే

భీమవరం రూరల్ : స్థానిక డిఎన్ఆర్ కాలేజీలో పాలిటెక్నిక్ కోర్సెస్ వారిచే శనివారం రామకృష్ణ సభ భవనంలో పాలి టెక్నిక్ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు), ప్రిన్సి పల్ డాక్టర్ ఎం. అంజన్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బివిఎస్.వర్మ మాటా ్లడారు. ఈ కార్యక్రమంలో కళా శాల జాయింట్ సెక్రటరీ కె.శివ రామరాజు, డీన్స్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

ఉండి : వ్యవసాయ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్‌తో పలు ఫైళ్లు దగ్ధమయ్యాయి. ఎన్ఆర్‌పి అగ్రహారంలో ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్ జరగడంతో కంప్యూటర్, ఫర్నీచర్, పలు రకాల ఫైళ్లు దగ్ధమయ్యాయనిమండల వ్యవసాయ అధికారి బి.సంధ్య తెలిపారు. సుమారు రూ.రెండు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు.

స్వచ్ఛత కోసం కలిసికట్టుగా అడుగులు వేద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ముందడుగు వేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్-2కు అక్టోబర్ నాటికి తొమ్మిదేళ్లు పూర్తవుతుందని, సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు పక్షం రోజులు కొనసాగుతాయన్నారు. ఈ నెల ఒకటో తేదీన జిల్లా అంతటా వాడవాడలా ఆర్గనైజింగ్ ఫీల్డ్ యూనిట్లు ఆధ్వర్యంలో తప్పనిసరిగా స్వచ్ఛంద సేవకులు కనీసం ఒక గంట శ్రమదానాన్ని అందించడంతో పాటు శుభ్రత కనిపించేలా క్లీనింగ్ కార్యక్రమం జరిగేలా చూడాలని కోరారు.

తాడేపల్లిగూడెంలో స్వచ్ఛతా హి సేవ

తాడేపల్లిగూడెం : శశి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తాడేపల్లిగూడెంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వ హించారు. కళాశాల వాలంటీర్ విద్యార్థులు మానవత స్వ చ్ఛంద సేవా సంస్థ, మున్సిపల్ సిబ్బంది, రైల్వే సిబ్బంది సహకారంతో పట్టణంలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు బస్టాండ్, రైల్వేస్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

HDFC BANK

హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.

బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130.
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013.
CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

ఏదైతే దిగువ సంతకందారుడు (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది) అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క **రూల్ 3తో చదువుతూ** సెక్షన్ 13(12) క్రింద, డిమాండ్ నోటీసు జారీచేస్తూ సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తు, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు /ల తేది నుండి 60 రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగినది. దిగువ సంతకందారుడు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలలో కాపీలను పొందవచ్చు. పైదానిని అనుసరించి ఇందుమూలముగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది. సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు / లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్(సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంలను మరియు ఇతర డాక్యుమెంట్‌లు / రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైనా సంబంధిత ఋణగ్రహీత(ల) చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత ఋణగ్రహీత(లు) హెచ్.డి.ఎఫ్.సి కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

సం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ పలివెల ఆనందరావు (రుణగ్రహీత)	ది. 31-జులై-23* నాటికి రూ.24,02,924/-	ది. 07-సెప్టెంబర్-2023	పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నాన్ మున్సిపల్ ఏరియా, వెంకటాపురం పంచాయతి, ఏలూరు రెవెన్యూ గ్రామం, మాధేపల్లి దక్షిణం వైపు రోడ్డులో గల ఆర్.యస్.నెం.714/1, 714/2లో అనుమతి పొందిన లేఅవుట్ వైడ్ పి.ఆర్.నెం.44, తేది: 31-01-2006 ప్రకారం 116.66 చ.గ.లు లేదా 97.542 చ.మీ.ల భూమిలో గల ప్లాట్ నెం.57 (దక్షిణ భాగం) ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ప్లాట్ నెం.61 భూమి - 21-0, **దక్షిణం:** పంట బోదే -50.0, **పడమర:** 24 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు - 21-0, **ఉత్తరం:** ఈ రోజు షేక్ బాబావలి గారికి అమ్మిన ప్లాట్ నెం.57లో మిగిలిన భాగం - 50-0.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, ఛార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్.డి.ఎఫ్.సి కు ఋణగ్రహీతలు తిరిగి చెల్లించలేక విఫలం చెందినట్టయితే, హెచ్.డి.ఎఫ్.సి వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు) / స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యవసానాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) హెచ్.డి.ఎఫ్.సి వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల) / స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేధించమైనది. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లుయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్నయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

ప్రదేశము : విజయవాడ
తేది : 01-10-2023

సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా కోర్టు, ఏలూరులో
యమ్.వి.ఓ.పి. నెం. 299/2019

బిట్వీన్:
Shaik Meerabee & Others -పిటీషనర్స్
Vs
పి.కిరణ్‌కుమార్ & Others -రెస్పాండెంట్స్

R-1: పొలాటి కిరణ్‌కుమార్, S/o. ఆదినారాయణ, డ్రైవరు, బప్పనదొర కాలనీ, రోడ్ నెం.1, కాకినాడ, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు కేసు యందు మొదటి రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం **ది. 31-10-2023 కు శ్రీ కోర్టు వారి యెదుట వాయిదా ఉన్నది.** ఆక్షేపణలున్నచో పై **తేదీన 10.30 గం॥లకు** హాజరు కాని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

జగ్గవరపు సురేష్‌కుమార్‌రెడ్డి
అడ్వకేటు, నర్సింహారావుపేట
ఏలూరు-6, సెల్: 9441606789

పబ్లిక్ నోటీసు

ప॥గో॥జిల్లా, యనమదుర్రు గ్రామానికి చెందిన నారాయణ సీఫుడ్స్ ప్రొప్రైటర్ ఎ.భారతి అను నేను ది. 29-9-2023వ తేదీన మా సంస్థకు చెందిన నాపేరు మీద ఉన్న యాక్సిస్ బ్యాంకు, భీమవరం బ్రాంచినకు చెందిన 14 పూర్తి చేయని, సంతకాలు చేసిన చెక్కులు (Blank Signed Cheques) యనమదుర్రు నుండి భీమవరం వస్తుండగా బండి మీద నుండి జారి పడిపోయినవి. **సదరు 14 చెక్కుల నెంబర్లు 077681, 077682, 80006, 80007, 077685, 79977, 79983, 79986, 79987, 79988, 79990, 79999, 80011, 80014** ఈ నెంబర్లు గల చెక్కులు దొరికిన వారు ఈ క్రింది అడ్రసులో అందచేయవలెను. అందచేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వగలము. అట్లు కాకుండా వాటిని దుర్వినియోగ పరచిన యెడల వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. సదరు చెక్కులు భీమవరం బ్రాంచి, యాక్సిస్ బ్యాంకునకు చెందినవి.

నోట్: సదరు పై చెక్కులకు సంబంధించిన అకౌంట్లు క్లోజ్ చేసాము.

ఎ.భారతి
ప్రొప్రైటర్, నారాయణ సీఫుడ్స్, యనమదుర్రు.
ప॥గో॥జిల్లా. సెల్: 98481 96965

నోటీసు
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...ప్రతివాదులు

3వ ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ ప్రతివాదికి పంపిన దావా సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767

నోటీసు
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 82/2021
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...పిటీషనర్సు /వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...రెస్పాండెంట్సు /ప్రతివాదులు

3వ రెస్పాండెంటు /ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ రెస్పాండెంటు /ప్రతివాదికి పంపిన పిటీషను నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767

నోటీసు
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 81/2021
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...పిటీషనర్సు /వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...రెస్పాండెంట్సు /ప్రతివాదులు

3వ రెస్పాండెంటు /ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ రెస్పాండెంటు /ప్రతివాదికి పంపిన పిటీషను నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767